01ATP17FF_01ATP17FF.qxd 17-11-2022 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 18 నవంబర్ 2022 పేజీలు : 04

ఏపి మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇందులో భాగంగా వివరాల్లో వెళ్లే 2017లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ర్యాలీ నిర్వహించడంతోపాటు నియమావలి ఉల్లంఘన కింద బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి తహశీల్దారు డివి సుబ్రహ్మణ్యంఫిర్యాదు చేయడంతో పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడతంఓ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఆమెతోపాటు అప్పటి వైసీపీ కన్వీనర్ యు.రామాంజినేయులు, మరో ఆరుగురు విచారణకు పదేపదే గైర్హాజరు కావడంతో కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జ్ సుభాన్ నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు.

వేగవంతంగా రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలి

- రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

పుట్టపర్తి మండలంలోని గంగిరెడ్డిపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సెక్రెటరీ

పుట్టపర్తిటౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కొడికొండ నుండి మేదర మెట్ట వరకు ఎకనామిక్ కారిడార్ నిర్మిస్తున్న రోడ్లకు సంబంధించి జిల్లాలో పలు ప్రాంతాలలో జాయింట్ కలెక్టర్ చేతన్‌తో కలసి పరిశీలించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండలంలోని గంగిరెడ్డిపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ను పరిశీలించి క్లియరెన్స్ కోసం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. అనంతరం ఆయన కదిరి బైపాస్ రోడ్డును బత్రేపల్లి క్రాస్ నుండి రోడ్డును పరిశీలించారు. నాణ్యతతో రాజీపడేది లేదని, సక్రమంగా నిర్మించాలని అధికారులను హెచ్చరించారు. అంతకుముందు ఆయన పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామరెవెన్యూ పొలంలో ఆర్‌అండ్‌బి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్ రెడ్డి, జిల్లా ఇంజనీర్ సంజీవయ్య, జాతీయ రహదారి ఎస్ఇ మురళీమోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

దాడిలో గాయపడిన లెక్చరర్ సుమంగళి

నిందితున్ని చూపుతున్న పోలీసులు

అనంతపురం క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో సుమంగళి (48) కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నంకు చెందిన పరేష్‌తో 2004లో వివాహం జరిగింది. వీరికి సంతానం కలగలేదు. ఈమె మీద భర్త అనుమానం పెంచుకున్నాడు. ఇదే కారణంతో తరచూ ఈమెను భర్త పరేష్ హింసించేవాడు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆర్ట్స్ కళాశాలలో ఉన్న సుమంగళిపై పరేష్ కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడు. దాడిలో ఈమె తీవ్రంగా గాయపడ్డారు. సుమంగలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇదే రోజు సాయంత్రం పరేష్‌ను త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సై రంగడు యాదవ్, సిబ్బంది కలిసి అరెస్టు చేశారు.

రథోత్సవంతో ప్రారంభం కానున్న భగవాన్ సత్యసాయి

97వ జయంతి ఉత్సవాలు



భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల ఏర్పాట్లు దృశ్యం

పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

యుగవతారి భగవాన్ శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలకు ప్రశాంతి నిలయం సర్వాంగ సుందరంగా సన్నద్ధమైంది. శుక్రవారం ఉదయం సత్యనారాయణ వ్రతాలు, వేణుగోపాల స్వామి రథోత్సవంతో బాబా వారి జయంతి ఉత్సాలు ప్రారంభం కానున్నాయి. సత్యసాయి జన్మదినం... భక్తకోటి పర్వదినంగా... విశ్వవ్యాప్తంగా ఉన్న సత్యసాయి భక్తులు జయంతి వేడుకలను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. సుమారు 150కిపైగా దేశాల్లో కోటానుకోట్ల మంది భక్తుల మదిలో బాబా కొలువై ఉన్నారు. దేశవిదేశాల నుండి కాక, ఖండంతరాల నుండి సైతం అశేష భక్తజనం తమ ఆరాధ్య దైవం సత్యసాయి సన్నిధికి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు చేరుకుంటారు. నవంబర్ 18వ తేది నుండి 24వ తేది వరకు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. నూతనంగా ఆవిర్భవించిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో సత్యసాయి 97వ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. ప్రశాంతి నిలయం, సాయికుల్వంత్ సభామందిరాన్ని దేదీప్యమానంగా అలంకరించారు. పచ్చటి తోరణాలు, రంగురంగుల కళలతో పురవీధులు ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దారు. సత్యసాయి ట్రస్ట్ వర్గాలు, ప్రభుత్వ యంత్రాంగం, సాయి భక్తజనం వేడుకల ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం బాబా మహా సమాధి వద్ద ప్రత్యేక ఆధ్మాతిక కార్యక్రమాలు నిర్వహించి, రెండు వేల మందికి పైగా దంపతులు శ్రీసత్యసాయి సత్యనారాయణ వ్రతాలు చేస్తారు. సీతారాముల కల్యాణోత్సవంతో పాటు, అనాదిగా, ఆనవాయితీగా పుట్టపర్తి పుర ప్రజలతో కలసి సత్యసాయి ట్రస్ట్ వర్గాలు సాయిభక్తులు, వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమాల్లో పాల్గొటారు. సంస్కృతి, సాంప్రదాయల మేలు కలయికతో వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తిని రథంపై ఊరేగించి కన్నుల పండువగా రథోత్సవం నిర్వహిస్తారు. 18న రథోత్సవం, 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 20, 21వ తేదీలలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు, 22న శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ స్నాతకోత్సవం, 23న భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, 23న జయంతి ఉత్సవాలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మయిలు హాజరు కానున్నట్లు సమాచారం.

సత్యసాయి జయంతి ఉత్సవాలు

జగతి మెచ్చేలా నిర్వహించాలి

అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, హాజరైన వివిధ శాఖల అధికారులు దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి భగవాన్ శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలను జగతి మెచ్చాలా నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలపై అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, డిఆర్‌ఓ కొండయ్య, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, ఈ నెల 18వ తేది నుండి 24వ తేది వరకు నిర్వహించే ఈ ఉత్సవాల్లో ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగుతుందన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల నిర్వాహణ, మొబైల్ మరుగుదొడ్ల ఏర్పాటు, డ్రైనేజీలను శుభ్రం చేయడం, వర్షం పడితే నీరు ఎక్కడా నిలువ ఉండకుండా తీసుకోవాల్సిన చర్యలు, రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సుల ఏర్పాటు, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, వైద్యసిబ్బంది నియామకం, చిత్రావతి పరివాహక ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణ, పట్టణంలో అప్రోచ్‌రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, మిగిలిన రహదారుల మరమ్మత్తు పనులు, జంగిల్ క్లియరెన్స్, వీధి లైట్లు తదితర అంశాలపై సంబంధిత అధికాలతో ఎటువంటి లోటు లేకుండా నిర్వహణ ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 23న టూరిజం శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన ఉటుందని, ప్రపంచ నలుమూలల నుండి అనేకమంది భక్తులు, పుట్టపర్తికి వస్తున్నట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిభద్రతా చర్యలు చేపట్టానలి, అగ్నిమాపక, పోలీసు శాఖలను ఆదేశించారు. 22వ తేదిన డీమ్డ్ యూనివర్శిటీ 41వ స్నాతకోత్సవంకు ముఖ్యఅతిథులుగా ఇస్రో ఛైర్మన్ పాల్గొంటారన్నారు. 24వ తేదిన ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి జి.నాగేశ్వర్ రెడ్డి, ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ ఈ.శ్రావన్, ఆర్‌టిసి అధికారి టి.మధుసూధన్, పుడా వైస్ ఛైర్మన్ కె.నరేష్‌కుమార్, ఆర్‌టిఓ కరుణాకర్ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, ఎంపిడిఓ అశోక్‌కుమార్ రెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, ఎస్‌సిపిఆర్ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం వచ్చిన ఎంఎల్‌సి ఇక్బాల్

- సరిహద్దు నుండి క్యాడర్‌తో కాన్వాయ్ - రామకృష్ణారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

హిందూపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

హిందూపురం వైకాపా మాజీ సమన్వకర్త చౌకూరి రామకృష్ణారెడ్డి హత్య అనంతరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ మహమ్మద్‌ఇక్బాల్ గురువారం మొదటిసారి హిందూపురం వచ్చారు. కర్ణాటక రాష్ట్ర బాగేపల్లి టోల్‌గేట్ వద్ద నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఎంఎల్‌సికి స్వాగతం పలుకుతూ కాన్వాయ్‌తో హిందూపురం వచ్చారు. హిందూపురం చేరుకున్న ఎంఎల్‌సి ఇక్బాల్ తన క్యాంపు కార్యాలయంలో హత్యకు గురైన చౌకూరి రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్‌సి మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి సౌమ్యుడు, పార్టీలో గుర్తింపు కలిగిన నాయకుడని, రామకృష్ణారెడ్డి కుటుంబానికి అండగా వుంటామని ఈ సందర్భంగా ఎంఎల్‌సి తెలిపారు. ఇదిలా వుండగా రామకృష్ణారెడ్డి హత్యతోని యోజకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాల అనంతరం అధిష్టానం ఆదేశాలతో ఎట్టకేలకు ఎంఎల్‌సి దాదాపు ఒకటి న్నర నెల అనంతరం నియోజకవర్గానికి వచ్చారు.

రామకృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంఎల్‌సి ఇక్బాల్

అక్షరమే ఆస్తి

- పేదరికంపై విజయం
- కసితో చదివి ఉద్యోగం సాధించి
- మాస్టారు స్ఫూర్తితో ముందుకు
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీనాయక్

కుటుంబ సభ్యులతో డీసీఓ బాలాజీ నాయక్

అనంతపురం న్యూటౌన్,నవంబర్ 17 ప్రభాతవార్త

పేదరికంలో పుట్టినా వెరవలేదు. అమ్మానాన్న కాయకష్టం చేసి బడికి పంపారు. వారి కష్టాన్ని వృథా కారాదని నిర్ణయించుకున్నాడు. క్రమం తప్పకుండా బడికి వెళ్లాడు. మాస్టార్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా విన్నాడు. తరగతి తరగతికీ చదువుపై మక్కువ పెంచుకున్నాడు. సమయం వృథా చేయకుండా చదువుపైనే ధ్యాస పెట్టాడు. ఓ మాస్టారి స్ఫూర్తితో మరింత కసిగా చదివాడు. ఉద్యోగం సాధించి అమ్మానాన్నల కళ్లలో ఆనందం చూశాడు. వారి గౌరవ మర్యాదలను పెంచేలా చేశాడు. తనయుడి ప్రయోజకత్వం చూసి ఆ తల్లిదండ్రులు మురిసిపోయారు. ఇదీ ఉమ్మడి అనంతపురం జిల్లా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ కర్త (డీసీఓ) బాలాజీనాయక్ విజయగాథ. ఆయన ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎన్నో విషయాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే...

కుటుంబ నేపథ్యం...

మాది ప్రకాశం జిల్లా యర్రగుంటపాలెం. అమ్మ బాలమ్మ,నాన్న నాగన్న కు నలుగురు కుమారులం. వ్యవసాయ భూమి కానీ, ఆస్తులు కానీ ఏవీ లేవు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ మమ్మల్ని చదివించారు. వచ్చే సంపాదనతో మాకు ఏ లోటూ రాకుండా చూసుకున్నారు.

చదువు అలా మొదలైంది..

నలుగురు పిల్లల్లో నేనే పెద్దవాడిని. 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రకాశం జిల్లా అర్థవేడులోని ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ఒంగోలులోని ఎయిడెడ్ కళాశాల, పీజీ ఆంధ్రా యూనివర్సిటీలో పూర్తి చేశాను.

ఉద్యోగ ప్రస్థానం..

కళాశాలలో చదువుతున్నప్పుడు పొలిటికల్ సైన్స్ లెక్చరర్ జి.నాగేశ్వర్ పాఠాలు చాలా చక్కగా బోధించేవారు. ఆయన బోధించే తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఆయనలా నేను

డీసీఓ బాలాజీ నాయక్

అలా కావాలని అనిపించింది. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టాను. 1989లో ఏపీపీఎస్‌సీ పరీక్ష రాసి స్కూల్ అసిస్టెంట్ (సోషియల్-ఇంగ్లిష్)గా ఎంపికయ్యాను. తొలి పోస్టింగ్ ఒంగోలు మండలం మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చింది. 1998లో హిస్టరీ లెక్చరర్‌గా పదోన్నతిపై ప్రకాశం జిల్లా కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యాను. 2001లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల సొసైటీ నిర్వహించిన పరీక్షలో నెగ్గి ప్రిన్సిపాల్‌గా నల్గొండ జిల్లా భువనగిరి గురుకుల పాఠశాలలో చేరాను. 2006లో గుంటూరు జిల్లా ఉప్పలపాడుకు బదిలీ అయ్యాను. రెండేళ్ల తర్వాత అచ్చంపేటకు బదిలీ వచ్చింది. 2012 నుంచి 2015 వరకు అచ్చంపేటలోనే గురుకుల విద్యాలయ కన్వీనర్‌గా పనిచేశాను. 2016 నుంచి 2020 వరకు శ్రీకాకుళం జిల్లా కంచిలీలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించాను. 2020 జూలై 27న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ కర్త (డీసీఓ)గా పదోన్నతి పొంది ఉమ్మడి అనంతపురం జిల్లాకు బదిలీపై వచ్చాను. నల్గొండలో పనిచేస్తున్నప్పుడు మూడు సార్లు బెస్ట్ ప్రిన్సిపాల్ పురస్కారం అందుకోవడం ఆనందాన్నిచ్చింది. మా తమ్ముళ్లు కూడా బాగా చదివి ఉన్నతస్థానాల్లో ఉన్నారు. పెద్ద తమ్ముడు ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, రెండో తమ్ముడు డీసీటీఓ, మూడో తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.

వైవాహిక జీవితం...

నాది పెద్దలు కుదుర్చిన వివాహం. మాకు ఒక కుమారుడు, ఒకరు కుమార్తె. వీరు కూడా కష్టపడి చదివి పైకి వచ్చారు. ఒకరు పీడియాట్రిక్ ఎండీ, మరొకరు ఎండీ డెంటల్ పీజీ చేసి బెంగళూరులో ప్రైవేట్ క్లినిక్ పెట్టుకున్నారు. చాలా సంతోషంగా జీవితం సాగిస్తున్నారు.

సర్వీసులో సంతృప్తి ఏంటంటే..

నల్గొండ జిల్లా భువనగిరిలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నప్పు ఆరుగురు పేద విద్యార్థులు చదువుపై చూపుతున్న ఆసక్తికి ఫిదా అయ్యాను. వారి ఆకాంక్షలను తెలుసుకున్నాను. ఎంబీబీఎస్ చేయాలన్న వారి లక్ష్యానికి నావంతు సహాయం చేశాను. మరో ఇద్దరు మా విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా అమెరికా, ఆస్ట్రేలియాలో స్థిరపడటం గర్వంగా ఉంది. అనంతపురం సమీపంలోని కురుగుంటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ఇంటర్ బైపీసీ చదువుతున్న మేఘన అనే అమ్మాయిని విజయవాడలోని గోశాలలో లాంగ్‌టర్మ్ నీట్ కోచింగ్‌లో జాయిన్ చేయించాను.

చదవాలి.. ఉన్నతస్థాయికి ఎదగాలి

నేను గురుకుల విద్యాలయాల తనిఖీకి వెళ్లినప్పుడు విద్యార్థులతో మమేకమవుతా. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఈ స్థాయికి వచ్చానని.. మీరు కూడా బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచిస్తుంటాను. ఉన్న అవకాశాలనే సద్వినియోగం చేసుకుని లక్ష్యం చేరుకోవాలి. మనం పైకి వచ్చిన తర్వాత మనలాంటి వారికి అదేవిధంగా సహాయ సహకారాలు అందించాలని చెబుతుంటాను.

మీరు ఈ ప్రాంత వాసివి అయ్యిండి మూడు రాజధానులు కావాలని అనడానికి నీకు సిగ్గుండాలి

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : మీరు ఈ ప్రాంత వాసివి అయ్యిండి మూడు రాజధానులు కావాలని అనడానికి నీకు సిగ్గుండా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక శాసనసభ్యురాలు మంత్రి, ఉషాశ్రీ చరణ్ మూడు రాజధానులు ముద్దు ఒక రాజధాని వద్దు అని మన నియోజకవర్గంలో మానవ హారం, రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి ఇందులో ప్రభుత్వ ఉద్యోగులను, పాఠశాల విద్యార్థులను బలవంతంగా తీసుకొచ్చి కార్యక్రమం చేశారని ఆరోపించారు. మూడు రాజధానులు మీ ప్రభుత్వ విధానం అయితే మీ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉండగా అప్పటి శాసనసభలో ఒకే రాజధాని అమరావతికి ఎందుకు మద్దతు పలికాడని ప్రశ్నించారు. 30 వేల ఎకరాల భూమి రాజధాని ఉండాలని ఎందుకు అన్నారు. ఈ ద్వంద వైఖరి ఏమిటి.. ఎవరిని మభ్య పెట్టడానికి ఇలాంటి విజ్ఞత లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. నువ్వు ఈ ప్రాంతవాసి అయ్యిండి మూడు రాజధానులుకావాలని అనడానికి నీకు సిగ్గుండాలి నిన్ను గెలిచిన ఈ ప్రాంత ప్రజలు నిన్ను ఛీ కొడుతున్నారన్నారు. శ్రీభాగ్ ఒడండిక ప్రకారమే రాయలసీమ జిల్లాల్లో ఒక దానిని రాజధాని చేయమని డిమాండ్ చేయి అంతేకానీ విశాఖపట్నం రాజధాని కావాలని ఎందుకు ఈ కుటిల పన్నాగాలు ఎందుకు పన్నుతున్నారన్నారు. తీవ్రస్థాయిలో మంత్రిపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్తానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్జి.శివశంకర్; మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మండల కన్వీనర్ డికె రామాంజినేయులు, గరుడాపురం సర్పంచు లక్ష్మణమూర్తి, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ జడ్పిటిసి మల్లికార్జున, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ సర్పంచు వెంకటేషులు, పాపంపల్లి గడ్డం రామాంజినేయులు, రామన్న, పట్టణ వైస్‌ప్రెసిడెంట్ కొనే సాయినాథ్, తిమ్మసముద్రం మాజీ ఎంపిటిసి రామాంజినేయులు, దాసరి గోపి, కొత్తూరు పోతుల రాజు, బేల్దారి రామాంజినేయులు, కాపర్ల పల్లి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్‌కు ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు

బొలుగూవ్ప, నవంబర్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలో గంగవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయిలో త్రోబాల్‌లో ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈసందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో త్రోబాల్‌లో ఎంపికైన విద్యార్థులు అండర్-17 బాలికలు నందిశ, నందిగామ, నాజిబేగం, బాలురు అండర్-17 షేక్షావలి, అండర్-14 జాషువ ఎంపికైన విద్యార్థులకు గ్రామపెద్దలు కూడా అభినందించారు. పిడి తిమ్మరాజును కోచ్ అందించడం వల్ల విద్యార్థులు ఈ స్థాయికి వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు.

మల్లాపురం గ్రామంలో ఎస్‌బిఐ సిఎస్‌సి పే పాయింట్‌ప్రారంభించిన మేనేజర్ నాగసుధ

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : గ్రామంలో ఉన్న ప్రజలకు ముఖ్యంగా మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు లీడర్లకు యువతి యువకులకు వాలెంటీర్లకు వివిధ వ్యాపారస్తులకు అందరికీ ఉపయోగకరంగా ఉండేందుకు ఎస్‌బిఐ పే పాయింట్‌ను గురువారం ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ నాగసుధ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు, ఖాతాదారులకు ఉపయోగపడేందుకు ఈ పేపాయింట్ తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు వద్ద గంటల కొద్ది వేచి చూసే పరిస్థితి లేకుండా పే పాయింట్ ద్వారా నియుషాలలో నగదును విత్‌డ్రా లేదా డిపాజిట్ చేయవచ్చున్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిల్డ్ ఆఫీసర్, ఎఫ్‌ఐసి మేనేజర్, శ్రీనివాసాచార్యులు వచ్చి పే పాయింట్ జిల్లా మేనేజర్ విజయ్‌కిషోర్ ఓపెన్ చేశారు.

టీడీపి నుండి వైయస్‌ఆర్‌సీపిలో చేరిక

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

బ్రహ్మన ముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త,: మండలంలోని రాయలప్ప దొడ్డి,తీటకల్లు గ్రామానికి చెందిన తిమ్మరాజు. నాగ భూషణ్‌చౌదరి, పాఠశాల చైర్మెన్ సునీల్ ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా పార్టీనివీడి వైయస్‌ఆర్‌సీపి పార్టీలోకి చేరారు శ్రీశిశుసంక్షేమశాఖా మంత్రి ఉషాశ్రీచరణ్ వారికి పార్టీకండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీసిద్ధాంతాలు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచినచూసి పార్టీలోకి చేరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ బసవరాజు,ఎడిసీసీ బ్యాంక్ డైరెక్టర్ యూ రామాంజినేయులు,పాలబండ్ల చంద్రశేకర్,రాయలప్పదొడ్డి సర్పంచ్ రామ్మోహన్‌చౌదరి,డీలర్ అదినారాయణ,ఉపసర్పంచ్ శీనప్ప పాల్గొన్నారు

నంజాపురంలో ఉపాదిహామి పనులను పరిశీలించిన ఎంపిడీఓ,ఏపిఓ

ఉపాదిహామి సనులను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మన ముద్రం నవంబర్ 17 ప్రభాత వార్త, : మండలంలోని నంజాపురంలో జరుగుతున్న ఉపాదిహామి పనులను ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, ఏపిఓ అప్పస్వామి పరిశీలించారు.కూలీల శాతం పెంచేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు.ప్రతి కూలీకి 257 రూపాయలు కూలీ వచ్చేలా చూడాలని సూచించారు ప్రతి కూలీ ఉదయం 6 గంటలనుండి 11 గంటలవరకు పనిచేసేలా చూడాల్సిన భాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్‌లదేనని అన్నారు

శ్రీ చిక్కన్నేశ్వర దేవాలయం హుండీ లెక్కింపు

హుండీ లెక్కిస్తున్న దృశ్యం

కోణోకల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త : శ్రీ చిక్కన్నేశ్వర దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ఈఓ నరసింహారెడ్డి ధర్మకర్తప్రసాద్‌రెడ్డి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 4,25,300 ఆదాయం వచ్చింది. రెండు ఏళ్లకు ఒకసారి లెక్కింపు కార్యక్రమం ఉండేది కరోనా వలన ఈ సారి నాలుగేళ్లకు లెక్కింపు జరిగింది.

విద్యుత్ స్తంభం నుంచి పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు

విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉన్న దృశ్యం

బొమ్మనహాళ్, నవంబర్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని మైలాపురం గ్రామం వద్ద విద్యుత్ స్తంభం పై భాగంలో విరిగి వైర్ల సహాయంతో వంగి వేలాడినట్లు ఉంది. ఎలాంటి గాలి వీచినా నేలకు ఒరిగి ప్రామదం జరగవచ్చని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదం జరగకనే అధికారులు మరమ్మత్తులు చేయాలని రాయదుర్గం ఎఇ, డిఇ, కళ్యాణదుర్గం డిఇ ప్రస్తుతం ఇన్‌చార్జ్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి సైతం గ్రామస్తులు పలు మార్లు సమాచారం అందించినా ప్రయోజనం లేకపోయిందని అధికారులు ఎందుకు స్పందించడం లేదని అర్థం కావడం లేదన్నారు. గత 10 రోజుల క్రితం మండలంలో విద్యుత్ తీగలు తెగిపడి ట్రాక్టర్‌లో వెళ్తున్న కూలీలపై పడి ఐదు మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారని, ఇంత జరిగినా అధికారుల నిర్లక్ష్యం పోలేదని వారు అన్నారు. విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేయకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మండలానికి రెగ్యులర్ విద్యుత్ ఏఈ లేక పోవడం మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాన్ని మరమ్మత్తులు చేసి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త : 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు దిశా చట్టం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిహెచ్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, రత్నమయ్య, శ్రీలక్ష్మి, ఉమాదేవి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు బాల్యదశ నుండి అన్నిటికి సన్నద్ధం కావాలని తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రంథాలయ సంస్థ వారిని అభినందించారు. ఇందులో 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజు బహుమతులు అందచేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు.

బహుమతుల ప్రధానం

కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త : శ్రీసత్యసాయిబాబా 97వ జయంతిని పురస్కరించుకుని శ్రీసత్యసాయిసేవా సంస్థలు, విద్యావిభాగం వారు ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారితో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికి గురువారం లేపాక్షి శ్రీసత్యసాయిసేవా సంస్థ వారు చిలమత్తూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ రామకృష్ణభట్, రాఘవేంద్రభట్, గోవిందప్ప, రామాంజినేయులు, మూర్తి, గిరీష్‌బాబు, పవన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను నియమించాలి

ఎస్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బంగి శివ

ఎస్ఐఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ

రాయదుర్గం, నవంబర్ 17 ప్రభాతవార్త : మండలం టి. వీరాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుని పోస్టుకు వెంటనే తాత్కాలిక హెచ్ఎంను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బంగి శివ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా టి. వీరాపురం ప్రాథమిక పాఠవాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న బషీర్ అహ్మద్ మహిళా ఉపాధ్యాయులు, ఎండిఏం ఏజేన్సీ కారి ్మకులు, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు పాఠశాల విద్యార్థుళకు అందించాల్సిన మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ అధికారులు ఈయనను సస్పెండ్ చేయడం జరిగింది. అయితే ఈ పాఠశాలలో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉంది.వెంటనే ప్రధానోపాధ్యాయున్ని నియమించాలని ఆర్జేడి , ఎంఈవో కు ఆదేశించడం జరిగింది. ఆర్జేడి భేఖాతారు చేస్తూ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడిని నియమించకుండా విద్యార్థులు, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. మండల విద్యాశ్రాఖ అధికారిణి పట్ల జిల్లా విద్యాశ్రాఖ అధజకారులు తక్షణమే చర్యలు తీసుకుని వెంటనే టీ. వీరాపురం ప్రాథమిక పాఠశాలకు తక్షణమే ఇంచార్జ్ హెచ్ఎంను నియమించాలని ఎస్ఎఫ్ఐ తరుపు డిమాండ్ చేశారు.

సమాజహితం కోసం పని చేసేది పత్రికలు-జర్నలిస్టులు

- లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుకు సన్మానం

కళ్యాణదుర్గం, నవంబర్ 17 ప్రభాతవార్త : సమాజహితం కోసం అనునిత్యం అలుపెరగని రీతిలో కలం యోధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు, నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రికలు వల్లనే సమాజంలో నైతిక విలువలు, అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట పడుతోందని లయన్స్‌క్లబ్ మాజీ జోనల్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పత్రికా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్టు, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్(వార్త) కరణం తిప్పేస్వామి(విశాలాంధ్ర)లను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా కీర్తించబడుతున్న పత్రికారంగంలో పనిచేసే జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలు, సమాజంలోని ప్రజలు బాధ్యత వహించాలన్నారు. జర్నలిస్టు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. వయసుడిగన జర్నలిస్టుల శేషజీవితాలు ప్రశాంతంగా గడిపేందుకు పెన్షన్ సౌకర్యం, ఉచిత అరోగ్య చికిత్సలు లాంటి పథకాలు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి రమేష్, మల్లాపురం భీమన్న తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్తులను సన్మానిస్తున్న దృశ్యం

సోలార్ తో అన్నదాతకు చేయూత



సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న వైకాపా నాయకుడు రాళ్ళ

అగాహన సమావేశంలో పాల్గొన్న రైతులు

డి.హిరేహాళ్ నవంబరు 17 ప్రభాతవార్త : సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుతో అన్నదాతకు ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకోవాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నెడ్‌క్యాప్ డిఈ శివశంకర్‌నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం ఆయన డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో సర్పంచు రాళ్ళ రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో నెడ్‌క్యాప్ అధికారి శివారెడ్డి, డివిజినల్ సర్వే అధికారి సూర్యనారాయణరెడ్డిలతో కలసి సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై గొడిసెలపల్లి, కూడ్లూరు, ఏళంజి గ్రామాల రైతులకు నెడ్‌క్యాప్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రాంతంలో రైతుల పొలాలను మార్కెట్ ధరకు సేకరించి సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుచేసి రైతులకు మంచి చేయాలని ఉద్దేశంతో ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా అన్నదాతలకు పంటలసాగు కష్టమౌతున్న ఈ తరుణంలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటకు ఇది మంచి తరుణమని రైతుల భూములు లీజుకు ఇస్తే ఈ ప్రాజెక్టు నిర్మించడం జరుగుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో అంతా సోలార్ మయమని అన్నదాతలు గుర్తించాలని అధికారులు అన్నదాతకు సూచించారు. జిల్లాలో ఇప్పటికే సోలార్ ప్లాంట్ల ద్వారా 64 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతోందని, గాలిమరల ద్వారా 700ల మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు ఈ అవగాహన సదస్సులో అన్నదాతలకు వివరించారు. ఉమ్మడి జిల్లాలోని నల్లచెరువు సోలార్ ప్లాంటు ద్వారా 7 మెగావాట్లు, కుటాగూళ్ళ, రాయదుర్గం మండలం టి.వీరాపురం ప్లాంట్లు నుండి 5 మెగావాట్లు, గుత్తి వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్లాంటు ద్వారా ఒక మెగావాటు విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నట్లు అధికారులు అన్నదాతలకు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో రైతులకున్న పలు అనమానాలపై వైకాపా నాయకుడు రాళ్ళ తిమ్మారెడ్డి ప్రశ్నించగా ఆ అనుమానాలను సంబంధిత అధికారులు నివృత్తి చేశారు. ఇందులో వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు అనిత, ఉప సర్పంచు బోయ నారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, విఆర్ఓ నాగరాజు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ నవంబరు 17 ప్రభాతవార్త : జిల్లా స్థాయి అండర్-14 విభాగం త్రోబాల్ ఆటల పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తొమ్మిదవ విద్యార్థులు ఎం.కార్తీక్, సి.నందకిషోర్‌లకు అభినందనసభ ఏర్పాటు చేశారు. గురువారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాసులు సర్పంచు దొణప్ప, విద్యాకమిటి ఛైర్మెన్ బి.రంగారెడ్డి, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ అభినందనసభ ఏర్పాటుచేసి అభినందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పోటీల్లో పుట్టపర్తి, గుంతకల్లు, ధర్మవరం జట్లపై విజయం సాధించి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చెప్పారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటల్లో విజయం సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలన్న ప్రోత్సహించేందుకు ఈ అభినందనసభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పాఠశాల ఉపాధ్యా బృందం పిఈటి ఎం.అనిత, ఎ.సిద్దయ్య, స్వామినాథరెడ్డి, జ్యోత్స్న, ముత్తుముల్, ఓబులేసు, ఉపసర్పంచు లక్ష్మిణీ, సభ్యులు బసవరాజు పాల్గొన్నారు.

గుడ్‌విల్ పద్దతిన మున్సిపల్ షాపింగ్ నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం

మున్సిపల్ అత్యవసర సమావేశంలో ప్రసంగిస్తున్న కమీషనర్ వెంకటేశులు

కళ్యాణదుర్గం, నవంబర్ 17 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయ స్థలంలో గుడ్‌విల్ పద్దతిన మున్సిపల్ షాపింగ్ నిర్మాణానికి రూ.900లక్షల వ్యయంతో అంచనాలు అమోదించారని, ఈ నిర్మాణాలను చేపట్టేందుకు వీలుగా మున్సిపల్ కౌన్సిలర్లు అమోదించాలని మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేయగా, కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా అమోదించారు. గురువారం మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్‌లో కూడా గుడ్‌విల్ పద్దతిన రూ.24 లక్షలతో వ్యాపార దుకాణాల నిర్మాణాలకు అమోదం తెలిపారు. అలాగే కంపోస్టు యార్డులో నీటి సరఫరా, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, వాచ్‌మెన్ షెడ్డు నిర్మాణాలకు సంబందించిన టెండర్లను అమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైఎస్ చైర్మన్ తిమ్మప్ప,టౌన్ ప్లానింగ్ అధికారి అలివేలమ్మ, డిఇఇ సురేష్; మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మూడు రాజధానులకు మద్దతు ఇవ్వడానికి మంత్రికి సిగ్గుండాలి

- ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : ఏ మాత్రం అభివృద్ధి పనులు చేపట్టకుండా మూడు రాజధానులకు మద్దతు అంటూ రోడ్డెక్కడానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు సిగ్గుండాలని కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు దుయ్యబట్టారు. కళ్యాణదుర్గం ఎ న్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమా మహేశ్వర నాయుడు మాట్లాఉడతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానికి మద్దతు పలికి కనీసం 35వేల ఎకరాలు ఉండాలని ప్రకటించిన జగన్ మోహన్‌రెడ్డి ప్రస్తుతం మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలు రగిలించడానికి మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని, రాష్ట్రంలో, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ మాత్రం అభివృద్ధి పనులు చేయకుండా మూడు రాజధానులు అంటూ రోడ్డు ఎక్కడానికి మంత్రికి సిగ్గుందా అంటూ ఆయన ప్రశ్నించారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో వివిధ రంగాలకు కేటాయించిన నిధులు నిధులు జరిగిన అభివృద్ధి పనులు కూలంకుషంగా ఉమా మహేశ్వరనాయుడు వివరించి మూడు రాజధానులకు మద్దతు అంటే మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి ఇటువంటి అరాచకాలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తేదేపా ప్రభుత్వంలో సాగునీటి పథకాలకు 6,500 కోట్లు వెచ్చిస్తే ప్రస్తుతం 650 కోట్లు కూడా కటాయించకుండా కనీసం 10 శాతం కూడా నిధులు వెచ్చించలేదని ఉమామహేశ్వరనాయుడు విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలెగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమా మహేశ్వర నాయుడు

అన్న మందలించాడని సోదరి ఆత్మహత్య

మృతి చెందిన శిరీషా

హిందూపురం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : అన్న మందలించాడని మనస్థాపానికి గురై సోదరి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హిందూపురం రూరల్ కిరికెర పంచాయతీలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. వడ్డిపల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప, గంగమ్మ దంపతుల కుమార్తె శిరీషా (20)కు అదే గ్రామానికి చెందిన సురేష్‌తో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. భర్త డ్రైవర్‌గా పనిచేస్తూ అత్తగారింట్లో వుండేవాడు. కుటుంబసభ్యులంతా గ్రామ సమీపంలోని వేపమాను గేటు వద్ద నివాసం వుంటున్నారు. శిరీషా తరుచూ ఇరుగుపొరుగు వారితో మాట్లాడుతూ కాలక్షేపం చేసేదని ఇదే విషయంపై కుటుంబసభ్యులు పలుమార్లు దండించారు. గురువారం శిరీషా సోదరుడు శ్రీకాంత్ బయట నుండి రాగా అప్పటికే సోదరి తన కుమారున్ని చూసుకోకుండా పక్కింటి వారితో కాలక్షేపం చేస్తుండడంపై మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన శిరీషా ఇంటిలో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు దర్యాప్తు చేపడుతున్నట్లు అప్‌గ్రేడ్ పోలీసులు తెలిపారు.

టీడీపీనేత కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు

వివాహ వేడుకల్లో టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని గోళ్ల గ్రామం తెలుగు దేశం కార్యకర్త ఖాదర్ బాషా ఆహ్వానం మేరకు వారి తమ్ముని కూతురు వివాహానికి శ్రీనివాస కళ్యాణ మండపంలో హాజరైన మాజీ వైస్ ఎంపిపి గోళ్ల వెంకటేషులు, సర్పంచు కవిత, బజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఓటర్ల ధృవీకరణ కార్యక్రమంపై సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త : నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్‌లో రెండో విడత ఓటర్ల ధృవీకరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, ఈ కార్యక్రమంలోమార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దొడ్డగట్ట నారాయణ, పట్టణ అధ్యక్షులు మురళీ, గోళ్ల ఎంపిటిసి ఓబన్న, ములకలేడు ఎంపిటిసి లింగప్ప, పార్లమెంట్ కార్యనిర

03ATP17_03ATP17.qxd 17-11-2022 PM 10:48 Page 1

స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య

- జీవానందరెడ్డికి సీపీఐ అండగా ఉంటుంది - మిషనరీ దగ్ధంపై సమగ్ర విచారణ జరిపించాలి - వైసీపీ చేతిలో పామిడి పోలీసులు కీలు బొమ్మలు - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

పామిడి మండల పరిధిలోని గజరాంపల్లి సమీపంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్లఓ ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేవంలో మాట్లాడుతూ.. జీవానందరెడ్డి 2010 నుంచి సేవా కార్యక్రమాలు ప్రారంభించారని కరోనా విపత్కర పరిస్థితుల్లో సుమారు 20వేల మందికి కోవిడ్ నివారణ మందును ఉచితంగా పంపిణీ చేశారని గుర్తు చేశారు. అలాంటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పిస్తూ వారి జీవనోపాధికి, ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా కుట్టు శిక్షణను ఏర్పాటు చేస్తే దానిని ఉద్దేశ పూర్వకంగానే దగ్ధం చేశారని ఈ చర్యను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దగ్ధమైన జాకీ మిషనరీ విలువ సుమారు 50 లక్షల రూపాయలు ఉంటుందని వీటిని ప్రణాళిక బద్ధంగా ఆగంతకులు నాశనం చేయడం దారుణమన్నారు. అర్ధరాత్రి కరెంటు లేని సమయంలో సీసీ కెమెరాలు లేని ప్రాంతంలో బయట నుంచి మిషనరీని దగ్ధం చేస్తే కనీసం పోలీసులు పరిశీలించకుండా షార్ట్ సర్యూట్ వల్ల దగ్ధం జరిగిందని డిఎస్పీ చెప్పడం సిగ్గు చేటన్నారు. పామిడి మండలంలో దుస్తుల విక్రయాలకు, దర్జీలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అలాంటి ప్రాంతంలో కుట్టు శిక్షణ ఏర్పాటు చేయడమే కాకుండా శిక్షణ అనంతరం 2వేలు స్టైఫండ్ ఇవ్వడం స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి ప్రభుత్వానికి ధీటుగా పామిడి, పెద్దవడుగూరు, గార్లదిన్నె, యాడికి, గుత్తి తదితర మండలాల ఆసుపత్రుల్లో రోగులకు వారి బంధువులకు ప్రతిరోజు ఉచితంగా భోజనం అందజేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఉచితంగా సరఫరా చేస్తున్న నీటి ట్యాంకర్లను వైసీపీ నాయకులు అడ్డుకుని గుత్తి పోలీస్ స్టేషన్‌లో ఉంచడం దౌర్జన్యాన్ని తలపిస్తోందని ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులు మౌనం వహించడం అరాచకాలను ప్రోత్సహించడమే అవుతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జీవానందరెడ్డి నిస్వార్థంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలన్నారు. మిషనరీ దగ్ధంపై సమగ్ర విచారణ జరిపించాలని కారణమైన వారిని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఎ స్పీలను సైతం కలిసి జరిగిన సంఘటనను పూర్తిగా తెలియజేస్తామన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి సేవా కార్యక్రమాలకు సీపీఐ పూర్తి మద్దతు తెలియజేస్తోందని ఆయనకు అండగా ఉంటామన్నారు. మిషనరీ దగ్ధం విషయంలో గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులపై ఆరోపణలు ఉన్నాయని వాటిపై కూడా విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, శింగనమల నియోజక వర్గం కార్యదర్శి నారాయణస్వామి, రాప్తాడు నియోజక వర్గం కార్యదర్శి రామకృష్ణ, వసంత్, నాగప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

కార్తీక మాసం సందర్భంగా దేవత కళ్యాణాలు

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

కార్తిక మాసం చివరి గురువారాన్ని పురస్కరించుకుని సాయిట్రస్టు ఆధ్వర్యంలో తపోవనంలోని శివశక్తి సాయి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం, తులసి దామోదర కళ్యాణం, శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన మహన్యాస పూర్వక రుద్రాభిషేక, పంచామృత అభిషేకాలు అనంతరం తొలుత శివపార్వతుల కళ్యాణం, శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి, కళ్యాణం, దామోదర మాసం పురస్కరించుకుని తులసి దామోదర కళ్యాణం శాస్త్రోక్తంగా మనూరు నాగరాజు, స్వామి నిర్వహించారని సాయిట్ర స్టు అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్మయ మిషన్ స్వామిత, ఆత్మ విధానంద పాల్గొని అనుగ్రహ భాషణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తిక మాసం శివునికి అత్యంత ప్రీతి కరమైందని దీనిని దామోదర మాసం అని కూడా అంటారని, లోక కళ్యాణార్థం సాయిట్రస్టు ఆధ్వర్యంలో ఇటువంటి కళ్యాణం నిర్వహించడం అభినందనీయమని మనిషి లౌకిక విషయాలలో పడి అనేక రకమైన అలవాట్లతో భగవంతుడిని మర్చి పోతున్నారని భగవంతుని అనుగ్రహం లేనిదే ఏది కూడా పొందలేమని ఈ కలియుగంలో నామ సంకీర్తన ఒక్కటే భగవంతున్ని చేరుటకు చక్కని మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, శ్వేతా, రాఘవేంద్ర, సాయిట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణ, పద్మలత పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ, అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమానికి వై.రుక్మిణి, సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి మాతృమూర్తి ఆర్థిక సాయం అందించారు.

కళ్యాణోత్సవం జరిపిస్తున్న పండితులు

కళ్యాణానికి హాజరైన భక్తులు

మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి పిలుపులో భాగంగా రాయలసీమ సమగ్రాభివృద్ధికై శ్రీభాగ్ ఒప్పందం స్ఫూర్తితో రాయలసీమ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో బుధవారం ఉద్యమించిన ఉద్యమకారులకు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులకు, నియోజకవర్గాల వారీగా నిర్వహించిన వైఎస్ఆర్‌సిపి శ్రేణులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికై జరుగు నిరంతర పోరాటాలలో ముందుకు రావాలని, అదే సమయంలో ఒకే ప్రాంతంలో అభివృద్ధిని కేంద్రీకరించాలనే పార్టీలను, శక్తులను మట్టి కరపించాలని, తద్వారా అన్ని ప్రాంతాలతో సమాధానంగా రాయలసీమ కూడా అభివృద్ధి కావాలని, కర్నూలులో హైకోర్టు, కడపలో స్టీల్ ప్లాంట్, గుంతకల్లులో రైల్వే జోన్, విద్యా వైద్య సౌకర్యాలు మెరుగు పర్చడం, పరిశ్రమల స్థాపన కొరకై భవిష్యత్తులో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి చేపట్టబోయే కార్యక్రమాలకు సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ కోరారు.

అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ

రెగ్యులర్, ఫెయిల్ అయిన అభ్యర్థులకు టిటిసి పరీక్ష

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

టిటిసి రెగ్యులర్, ఒకసారి ఫెయిల్ అయిన (ప్రైవేట్) అభ్యర్థులకు ఆగస్టు 2022లో జరిగే టిటిసి (లోయర్ గ్రేడ్-థియరీ) పరీక్షలు ఈ నెల 27న ఉదయం 11 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహించబడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలలో తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లను 1 నుంచి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. 4వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉదయం హైస్కూల్ పిల్లలతో గురువారం గ్రంథాలయంలో గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు వాటిపైన పోటీ పెట్టి ఎవరు భాగా చెప్పగలిగితే వారికి 20న ప్రముఖులతో బహుమతులు ఇచ్చి ప్రోత్సాహించడం, అలాగే సాయంత్రం వివిధ స్కూల్ పిల్లలు సాంస్కృతిక కర్యక్రమాలు అలాగే ప్రముఖులతో గ్రంథ్రాలయం గురించి ప్రభుత్వం చేసే మంచి గురించి తెలియజేస్తారు. ఇప్పుడు చైర్‌పర్సన్ యమ్ ఉమా మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గెస్ట్ నాటక అకాడమి చైర్‌పర్సన్ చామలూరు హరిత, యల్ఎం మోహన్‌రెడ్డి, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి ఇంకా జడ్జస్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లోని 4వ రోజు కార్యక్రమాలు

అధికార కాంక్ష, దుర్బుద్ధితోనే ఎస్ఎస్‌బిఎన్ కళాశాలపై ఆరోపణలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

అనేక సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను అందించిన ఎస్ఎస్‌బిఎన్ కళాశాలపై కొంత మంది పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారని కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కెవిఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. స్థల దాత దివంగత సిరివరం ఆదినారాయణ రావు, స్థల దాతకు సహకరించిన దివంగత సిఎన్.నారాయణరావు ఆశ, ఆశయాలకు అనుగుణంగా చిన్న స్కూల్‌గా మొదలైన సంస్థను కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి, గత 50 సంవత్సరాలుగా ఎంతో కష్టపడి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పిజి కళాశాలగా అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పిఎల్ఎన్‌రెడ్డి, కె.నిర్మలమ్మలు ప్రసంగించారు.

కెవిఎస్ ప్రసాద్

రేపు పారిశ్రామిక అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండ ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిశ్రమల కేంద్రం అనంతపురం వారు మండలంలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలందరికి 19వతేది ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల జడ్పిటిసీ నీలం భాస్కర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ వారు మీడియాతో మాట్లడుతు పారిశ్రామిక అవగాహన సదస్సులో జిల్లాలోని వనరులు నూతన పరిశ్రమలు స్థాపించుటకు గల అవకాశాలు పరిశ్రలు ఏర్పాటుకు కావలసిన అనుమతులు సబ్సీడీలతో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు మొదలైన వివరములు తెలఁబడును.ఆసక్తి కలవారు ఈ అవగాహన సదస్సుకు హాజరైయి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నీలం భాస్కర్

పీజీ సీట్ల భర్తిలో ఎస్కేయూ డీలా

- 1186 సీట్లకు గాను 608 సీట్లు భర్తీ

ఎస్కేయూ, నవంబర్ 17 ప్రభాతవార్త

పీజీ సీట్ల భర్తీలో ఎస్కేయూ డీలా పడింది. 2022 సంవత్సరానికిగాను పీజీ మొదటి విడత సీట్ల భర్తీ పూర్తయింది. ఎస్కేయూలో రెగ్యులర్ 686, పేమెంట్ 333, సెల్ఫ్‌ఫైనాన్స్ 167 సీట్లు ఉన్నాయి. ఇందులో రెగ్యులర్ 401, పేమెంట్ 92, సెల్ఫ్‌ఫైనాన్స్ 115 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. మొత్తంగా 1186 సీట్లకుగాను 608 మాత్రమే భర్తి అయ్యాయి. అయితే ఇందులో హిస్టరీ 28 సీట్లకుగాను 03, ఇన్స్రుమెంటేషన్ 13 సీట్లకుగాను 04 సీట్లు, హిందీ 17 సీట్లకుగాను 01, సోషల్ వర్క్ 22 సీట్లకుగాను 07, జాగ్రఫీ 17 సీట్లకుగాను 07 మాత్రమే భర్తీ అయ్యాయి. పలు భాగాలలో సీట్ల భర్తీ ఒక అంకె దాటలేదు.

మూత దిశగా యూనివర్సిటీలు : రాష్ట్రంలో యూనివర్సిటీలో మూత దిశగా పయనిస్తున్నాయి. ఉమ్మడి కామన్ పరీక్ష నిర్వహణతో రాష్ట్రంలో పని యూనివర్సిటీల సీట్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో మరో రెండు సంవత్సరాలలో యూనివర్సిటీలో మూతపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో యూనివర్సిటీలు సొంతంగా పిజి ఎంట్రెన్స్ నిర్వహించి సీట్ల భర్తీ చేసుకునేవారు. ప్రస్తుతం ఉమ్మడి పరీక్ష కావడంతో సీట్ల భర్తీ యూనివర్సిటీలకు గగనంగా మారింది. పటిష్టంగా ఉన్న యూనివర్సిటీ వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు డిగ్రీతోనే ఉద్యోగాలు రావడంతో, పీజీ వైపు విద్యార్థులు ఆసక్తి కనబరచడం లేదు.

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ

కరాటే పెద్దన్న సస్పెన్షన్ ఎత్తివేత

ఎస్కేయూ, నవంబర్ 17 ప్రభాతవార్త

ఎస్కేయూలో జూనియర్ అసిస్టెంట్ కరాటే పెద్దన్న సస్పెన్షన్ ఎస్కేయూ అధికారులు ఎత్తివేశారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్కేయూ పరిధజలోని స్కియాడుకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. గత 7 నెలలుగా సస్పెన్షన్‌లోనే ఉన్నారు.

విద్యార్థి,విద్యార్థులకు చిత్రలేఖనం,ఆటల పోటీలు నిర్వహించిన గ్రంథాలయాధికారులు

ఆత్మకూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలోని లైబ్రరీ శాఖలో గురువార నాలుగ రోజు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా లైబ్రరీయన్ నల్లమ్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ చిత్రలేఖనం అన్నది దేవుడు ఇచ్చిన వరం లాంటిది అన్నారు.అనంతరం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహణ దృశ్యం

పేద ప్రజలకు శుద్ధజలం అందించడంమే ప్రభుత్వ ధ్యేయం..! యంపిడిఓ కొండన్న

ఆత్మకూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడిఓ కొండన్న పేర్కొన్నారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ వారు ఎంపిపి హేమలత ఆధ్యక్షతన పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వమించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కొండన్న మాట్లాడుతూ 2024 సంవత్సరంలోపు ప్రతి ఇంటికి కొళాయి వేయించి తాగునీరు అందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని,ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు.నీటి వల్ల కలిగే వ్యాధులును నివారిం చేందుకు ప్రతి ఇక్కరూ కృషి చేద్దామన్నారు. గ్రామీణ తాగునీరు,పారిశుద్ధ్య కమిటీ పర్యవేక్షిస్తు ందన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా, పారిశుద్యంపై కూడా శ్రద్ధ తీసుకునేందుకు ఈ కమిటీ దోహద పడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఈఓఆర్‌డీ సత్య బాబు,రైజస్ ఎన్జీఓ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఆర్‌డ బ్లూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేసు,ఐఈసీ ఎక్స్పర్ట్ శ్రీనివాసులు, సోషల్ డెవలప్మెంట్ ఎక్స్పర్ట్ ఓబుళ పతి,పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ కొండన్న

రేపు సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలసర్వసభ్య సమావేశంలో ఈ నెల 19న శనివారం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలో ఇప్పటివరకూ చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టవలసిన పనులపై చర్చించడం జరుగుతుందని కావున సర్పంచులు, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు,అధికారులు అందరు హాజరుకావాలని ఆయన కోరారు.

.డంపింగ్ యార్డును పరిశీలించిన రీజినల్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డును రీజినల్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి గురువారం రోజు పరిశీలించారు. డంపింగ్ యార్డులో వ్యర్థాలు నిర్వహణ, వ్యర్థాల రీ సైక్లింగ్ విధానం యూనిట్‌ను (బయోమైనింగ్ ద్వారా లెగసె వేస్టును ఎరుపుగా తయారు చేసే యూనిట్‌ను) పరిశీలించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూన్‌లో నేడు దేశంలోనిపలు నగర, పురపాలకలో చేపడుతున్న చెత్త నిర్వహణ సబంధించిన విషయంపై విచారణకు రావడంతోపలు రాష్ట్రాల ప్రధాన కర్యదర్శులతో వర్చ్యువల్ హియరింగ్ నిర్వహించారు. వారితోపాటు అన్ని మున్సిపాలిటీ అధికారులు, వారి నగరాలలో డంపింగ్ యార్డులో సిసి కెమెరాల ద్వారా డంపింగ్ యార్డులో జరుగుతున్న వ్యర్థాల రీసైక్లింగ్ విధానం యూనిట్‌ను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అ నంతరం డంపింగ్ యార్డులో కూడా ఇప్పటికే సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వ్యర్థాలు నిర్వహణ, పనులు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణరెడ్డి, కార్యదర్శి సంఘం శ్రీ నివాసులు, ఎంహెచ్ఓ గంగాధర్‌రెడ్డి, ఇంజినీర్ రామ్ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న రీజినల్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి

.ప్రణాళికా బద్ధంగా చదివితే అత్యున్నత శిఖరాలు అధిరోహించగలం - తహశీల్దారు ఈశ్వరమ్మ

శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవితే అత్యున్నత శిఖరాలు అదిరోహించగలరని తహశీల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. గురువారం చైల్డ్‌లైన్ చే దోస్తీ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా శింగనమల ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ ఐడిఇఎహెచ్ సంస్థలు సంయుక్తంగా బాలబాలికలకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వపు పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజంపట్ల విద్యార్థుల బాధ్యత అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారిలు హాజరై విజేతలైన బాలబాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చైల్డ్‌లైన్ అనంతపురం వారు జిల్లా నలుమూలల అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ బాల బాలికలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం వల్ల వారి సమస్యలు తగ్గాయని, అందుకు చైల్డ్‌లైన్ 1098 విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో బాలబాలికలు విద్యలో వెనుకబడకుండా సరైన గమ్యాన్ని ఎంచుకుని కృషి చేస్తే అత్యున్నత శిఖరాలు చేరుకుంటారని వారు తెలిపారు. విజేతలకు ప్రొ. కె.రమణకుమార్ బహుమతులను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, చైల్డ్‌లైన్ సమన్వయ కర్త కృష్ణమాచారి, ఐడిఇఎహెచ్ నిర్వహకులుమహ్మద్ షరీఫ్ ప్రొఫెసర్ రమణకుమార్, చైల్డ్‌లైన్ కొలాబ్ కోఆర్డి నేటర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమలత, చైల్డ్‌లైన్ సిబ్బంది సురేష్‌కుమార్, చంద్రమోహన్, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాలబాలికలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు ఈశ్వరమ్మ

అంగన్‌వాడి కేంద్రంను తనిఖీ చేసిన ఎంపిపి,జెడ్పిటిసి

అనంతపురం రూరల్, నవంబర్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కల కాలనీ పంచాయితీలో గల అంగన్‌వాడి కేంద్రంను ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,జెడ్పిటీసి చంద్రకుమార్,సర్పంచ్ తేజశ్వణీ లు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు తనిఖీ చేసి అంగన్‌వాడి కేంద్రంకు వచ్చే విద్యార్థులకు రుచి కరమైన పౌష్టికాహార భోజనంను అందించాలని టీచర్, వంట వారికి తెలియ జేశారు. గురువారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలో గల అంగన్‌వాడి కేంద్రంను వారు సందర్శించివిద్యార్థుల తరగతుల గదులను పరిశీలించి,వారికి విద్య ఏవిధంగా చేబుతున్నారో విద్యార్థులను అడిగిన తెలుసుకుని అనంతరం విద్యార్థులకు వండిన వంటలను పరిశీలించిన భోజనాలు తింటున్న విద్యార్థు లను వంటలు ఏ విధంగా ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం బోజనాలు పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ర్థులకు ప్రతి రోజు రుచికరమైన వంటలు వండి వారికి పౌష్టికాహార భోజ నాలను అందించాలని అంగన్‌వాడి టీచర్‌కు,వంట వారికి తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో ఏమైన సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని సిబ్బందికి తెలియజేశారు.

విద్యార్థులతో కలసి భోజనం తింటున్న ఎంపిపి.జెడ్పిటిసి.

నేడు మొబైల్ ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంప్

బుక్కరాయసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో మొబైల్ ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంప్ నిర్వహిస్తున్న ఎంపిడిఓ తేజోత్స్న నేడు ఒక ప్రకటనలో తెలిపారు.వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.18,19తేదిల్లో బుక్కరాయసముద్రం సచివాలయం-5,చెదుళ్ళ గ్రామ సచివాలయం నందు మొబైల్ ఆధార్ రిజిస్ట్రే షన్ క్యాంప్ ఫేస్-1 నిర్వహించబడును.23 నుండి 25వరకు వడియంపేట, 25న కెకెఅగ్రహారం సచివాలయం నందు మొబైల్ ఆధార్ రిజిస్ట్రేషన్ ఫేస్-2 నిర్వహించబడును.ఈ అవకాశాన్ని ప్రజలు 5-నుండి 15సం వత్సరాల వయసు గల విద్యార్థులందరు పై తేదిల్లో ఆధార్ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి - వెలుగు ఏపిఎం నారాయణస్వామి

శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులకు శింగనమల మండలం వెలుగు ఏపిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని సి.బండమీద పల్లి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపిపి స్కూల్, శివపురం ఎంపిపి స్కూల్‌లో ఆయన మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మేనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం నాడు-నేడు కింద జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు పేర్కొన్నారు.

నాడు నేడు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ఆర్థిక సంఘం నిధులపై కీలక సమావేశం

శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడలో గురువారం రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ మీటింగ్‌లో రాష్ట్ర పంచాయితీ రాజ్ మెంబర్ డేగల కృష్ణమూర్తి హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18, 19 తేదీలలో రెండు రోజులు సర్పంచులు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగే కార్యక్రమంలో 14, 15వ ఆర్థిక సంఘం నిధులతపై కీలక సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ప్రధాన కార్య దర్శి బీరు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుముళ్లంగి రామకృష్ణరెడ్డి, ఛాంబర్ మెంబర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న డేగల కృష్ణమూర్తి

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనం

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు స్థానిక మహిళలు, బాలల గ

04ATP17_04ATP17.qxd 17-11-2022 PM 10:49 Page 1

రాష్ట్ర ప్రగతికి సోపానమార్గం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గడపగడపకు మనప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి సోపానమార్గం అని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలోని 20వ వార్డు పరిధిలోని శివాలయం, పుట్టపర్తి వీధులలో ఎమ్మెల్యే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం 20వ వార్డు ఇన్‌చార్జ్ కిష్టప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు పూలమాలలతో సత్కరించి ఘనసాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాల గురి ంచి అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు రహదారి మధ్యలో పెద్ద గొయ్యి ఉందని దాన్ని తొలగించాలని కోరగా సంబంధిత శాఖలతో మాట్లాడి వెంటనే గొయ్యిని పూడ్చాలని ఆదేశించారు. ఇంటి పట్టాల కోసం లబ్ధిదారులు అడగ్గా అర్హులైన ప్రతి ఒక్కరూ ఇంటి పట్టాల కోసం అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటి నివేశస్థలం ఉన్నవారు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే ఇంటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజి కాలువలు, రోడ్లు పున:నిర్మించాలని ఎమ్మెల్యే దృ ష్టికి తీసుకురాగా వాటి నిర్మా ణం కోసం ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదే శిం చారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికగా మారిందన్నారు. ఇందువల్ల ప్రజలతో మమేకమై ప్రేమాభి మానాలు మరింత బలపడతాయన్నారు. కులమత పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా వారి ధరికి చేరుస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో కమీషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, కౌన్సిలర్లు మురళి, కృపాకర్‌రెడ్డి, రాజ శేఖరాచారి, రంగారెడ్డి, కన్వీనర్ ఓంప్రకాష్, టెంపుల్ చైర్మెన్ గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

గడపగడపకు మన ప్రభుత్వం - జగనన్న బాటలో నడుద్దాం - శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని బండ్లపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జొన్నలగడ్డ పద్మావతి గురువారం ఇంటింటికి పర్యటించారు. అలాగే బండ్లపల్లి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజి క్లీనిక్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ జగనన్న బాటలో నడిస్తే సంక్షేమ పథకాలన్నీ మన ఇంటికి వచ్చి చేరుతాయన్నారు. ప్రతపక్షనాయకులు చెప్పే కల్లిబొల్లి కబుర్లు నమ్మవద్దని వాళ్ల గత పరిపాలన విధానాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. పేద ప్రజల కన్నీళ్లు తుడిచేది ఒక్క జగనన్న అన్నారు. ఈ సందర్భంగా మాజీ మా ర్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుకున్న గ్రామం లో ప్రతి ఇళ్లు ఆనందభరి తమన్నారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ రైతుభరోసా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలతో లబ్ది పొందిన ప్రతి కుటుంబం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నా గేశ్వరరావు, జెడ్‌పి వైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగర త్న మ మ్మ, సర్పంచు మనీలా సుప్రియ, మండల కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గడపగడప ద్వారా ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి

అమరాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త)

రాష్ట్రంలో ముఖ్యమంత్రిజగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని వి.ఆగ్రహారం నందు గురువారం గడప గడప కార్యక్రమాన్ని ఎంపిడివో మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా. తిప్పే స్వామి తోపాటు రాష్ట్ర కుంచిటి వక్కలిగ చైర్మన్ నళిని, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి కెంకెర ఈరన్న, వైస్ ఎంపిపిలు కృష్ణమూర్తి, రంజిత్ కుమార్ కార్పొరేషన్ డైరెక్టర్లు వీరకేతరాయ, మండల అగ్రి అడ్వైజరీ కమిటి అధ్యక్షులు నాగేంద్రప్ప, సర్పంచ్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఆ కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల సంబంధించి బుక్ లెట్‌ను ఎమ్మెల్యే అందజేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీల్లో అన్ని హామీలనే మూడు సంవత్సరాల లోపు పూర్తి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామంలో స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలను నాయకుల ద్వారా తెలుసు కున్నారు. ప్రధానంగా రోడ్డు తోపాటు డ్రైనేజీ వ్యవస్థ తీర్చాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి అన్నపూర్ణ, విద్యుత్ లైన్‌మెన్లు మధు, వెంకటరాజు, హౌసింగ్ ఏఈ. గణేష్, ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, స్థానిక నాయకులు ప్రసాద్, చిక్కన్న,త్రిలోకినాథ్, ఆగ్రహారం రాజు, డీలర్ శివకుమార్, జెకె. మూర్తి, రాజు, సర్పంచులు తిప్పేస్వామి, ఎంపిటిసిలు హనుమంతరాయ, కెంచెప్ప, సదానందగౌడ్, సర్పంచ్ ఈరన్న, నరసింహమూర్తి, కోఆప్సన్ మెంబర్ రసూల్‌బాషా వీరలింగ, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్‌యోజన అనర్హుల జాబితాను పూర్తిగా తొలగించండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన (పిఎంఎవై) క్రింద అన ర్హుల జాబితాను వెంటనే పూర్తి స్థాయిలో తొలగించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాలులో హౌసింగ్, పిఎంఎవై అనర్హుల జాబితా తొలగించి, కొత్తగా మంజూరైన ఇళ్ళకు సంబంధించి రిజిస్ట్రే షన్ ప్రక్రియలపై పిడి, డిఇలు, తదితరులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద అనర్హుల జాబితాకు డిలీట్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే ఇందులో 50 శాతం అనర్హుల జాబితా తొలగించగా, మిగిలిఆ 50 శాతం కూడా శుక్రవారం సాయంత్రంలోపు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిగా 100% అనర్హుల జాబితా తొలగించాల న్నారు. అలాగే జిల్లాకు నూతంగా 19,870 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ విషయమై ఎంపిడిఓలు, ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు, వైబెక్స్ సమావేశం నిర్వహించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి నాగరాజు, హౌసింగ్ డిఇలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బంసత్‌కుమార్

హాజరైన హౌసింగ్ అధికారులు దృశ్యం

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు - ప్రతి సచివాలయంకు రూ.20లక్షలు నిధులు మంజూరు - నగర మేయర్ మహ్మద్ వసీం

భూమి పూజ పనులను నిర్వహిస్తున్న మేయర్

అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో స్థానికులు తీసుకొచ్చిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపిస్తు న్నట్లు నగర మేయర్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో స్థాని కులు తీసుకొచ్చిన సమస్య ల పరిష్కారం కోసం సచివాల యంకు విడుదలైన రూ.20 లక్షలు వ్యయంతో చేపడుతున్న పనులకు గురువారం భూమి పూజ పనులను మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. గతంలో మనం ఎన్నోప్ర భుత్వా లను చూశాము.. అయితే తొలిసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీ లను మూడేళ్ల పాలనలోని 98 శాతంపైగా అమలు చేసిన ఘనతను చూస్తు న్నామన్నారు. ప్రతి ఇంటికీ అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమ లు చేస్తూ దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నాగమోహన్, వైసీపీ నాయకులు ఖాజా, చింతకుంట మధు, చిన్ని రమేష్, నాగరాజు, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చరిత్ర ముగిసిన అధ్యాయం - వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్

అనంతపురం సిటీ, నవంబర్ 17 ప్రభాతవార్త

టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చరిత్ర ముగిసిన రాజకీయ అధ్యాయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రదాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ పేర్కొన్నారు. జిల్లావైకా పా కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన 98 శాతం పైగా హామీలను అమలు చేసి ప్రజా మన్ననలను చూరగొంటున్నారన్నారు. అంతేకాకుండా దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాల అమలులో నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లభిస్తున్న ప్రజా ఆధరణ చూసి ఓర్వలేక తమకు భవిష్యత్తు లేదన్న బెంగతో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లలో భయం మొదలైందన్నారు. అంతేకాకుండా రోజుకొక కుట్రకు తెరలేపుతూ రాజకీయ లబ్ది కోసం చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు ఆరోపించారు ఎవరెన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనంలో మరోమారు టీడీపీ, జనసేనలు కొట్టుకుపోవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ నేతలు రామాంజినేయులు, తనకారామ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్

హంద్రీనీవాకు 2023 జనవరి నుండి నీటి సరఫరా ఉండదు..! - హెచ్చరిక జారీ చేసిన హంద్రీనీవా ఎస్ఈ ఎస్.దేశేనాయక్ - రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త

శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం పడిపోయిన దృష్ట్య హంద్రీనీవా కాలువకు 2023 జనవరి నుండి నీటి సరఫరా చేయడానికి అవకాశం లేదని హంద్రీనీవా సుజల స్రవంతి పర్యవేక్షణ ఇంజనీరు ఎస్.దేశేనాయక్ ఉత్తర్వులు వెలువరిం చారు. శ్రీశైలం జలాశయంలో 16వ తేదీ గురువారం నాటిని నీటి మట్టం 876.500 అడుగులకు చేరిందన్నారు. ఈ రిజర్వాయర్ నుండి రెండు తెలుగు రాష్ట్రాలు వివిధ పథకాల ద్వారా నీటి వినియోగం చేస్తున్న కారణంగా శ్రీశైలం జలాశయంలో రోజుకు సగటున 5 టీఎంసీల చొప్పున నీటి నిల్వ తగ్గుతోందన్నారు. దీనిని పరిగణిలోకి తీసుకుంటే 2022 డిసెంబర్ చివరి నాటికి నీటి మట్టం 834 అడుగుల దిగువకు చేరుకునే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా కాలువ వెంబడి నీటిని వినియోగించుకునే రైతులందరికీ ఈ విషయమై అవగాహన కల్పించాలని సూచించారు. కాలువ వెంబడి ఉన్న గ్రామాల్లో రెవిన్యూ అధికారుల ద్వారా పంచాయతీలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలలో నోటీసులను ప్రదర్శిం చాలని, చాటింపు, దండోరా, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పిం చాలని డివిజినల్ ఇంజ నీర్లకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, జిల్లా యంత్రాంగానికి ఇబ్బంది కలిగించినా సంబంధిత కార్యనిర్వహక ఇంజనీరు బాధ్యత వహించాల్సి ఉంటుందని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గత ఏడాది (2021-22) సంవత్సరంలో ఫిబ్రవరి 11న శ్రీశైలం రిజర్వాయర్ నీటి మట్టం 834 అడుగుల (మల్యాల పంపింగ్ స్టేషన్‌కు కనీస డ్రా డౌన్ లెవెల్) కంటే దిగువకు చేరడంతో మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి హంద్రీనీవా కాలువకు నీటి పంపింగ్ ఆగిపోయిన విషయాన్ని సదరు ఉత్తర్వుల్లో ఎస్ఈ ప్రస్తావించారు.

చిన్నముష్టూరువద్ద హంద్రీనీవా కాలువ

జారీ అయిన హెచ్చరిక లేఖ

సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పై జూమ్ సమావేశం

జూమ్‌లో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి జిల్లాలోని ఎస్పై ఆపై స్థాయి ఎ ోలీసు అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ మీద అవగాహనలో భాగంగా పోలీసులకు సంబంధించిన 14 సూచికలను సమీక్ష చేశారు. 2017 నుంచి 2022 వరకు జిల్లాలో నమోదైన ఆత్మహత్యలు,రోడ్డు ప్రమాదాలు మహిళలపై భౌతిక వేదింపులు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, హత్యలు, చిన్న పిల్లలపై నేరాలు, మానవ అక్రమ రవాణా, మిస్సింగ్ పిల్లలు, ఐపిసి , స్పెషల్ అండ్ లోకల్ లాస్ కేసుల్లో చార్జిషీటు దాఖలు,నింధితులకు శిక్షపడేలా కృషి చేయడం, సైబర్ క్రైంకు సంబంధించి రివ్యూ చేశారు.

చంద్రబాబు చరిత్ర ముగిసిన అధ్యాయం - వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్

జెఎన్‌టియులో ఘనంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

అనంతపురం సిటీ, నవంబర్ 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఎ ప్రాంగనంలో గురువారం ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌డే వివరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. జెఎన్ టియులో వరుసగా రెండో ఏడాది ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌డే జరుపు కుంటుండటం ఆనందంగా ఉందన్నారు. విదేశీ విద్యార్థులు జెఎన్‌టియుఎ క్యాంపస్‌తోపాటు అనుబంధ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని, విదేశీ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లోప్రతిభ కనబర్చిన వారికి విసి రంగ జనార్ధన్ ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభరెడ్డి, ఫారిన్ అఫైర్స్ డైరెక్టర్ కిరణ్‌మయితో పాటు విద్యార్థులు పలువురు డైరెక్టర్లు, పిఆర్‌ఓరామశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యార్థులతో జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

పేదల సంక్షేమమే జగన్ లక్ష్యం

సంక్షేమ పథకాల ప్రతులు అందచేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

పరిగి, నవంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మాజీమంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి మండల కేంద్రంలోని ఇందిరమ్మకాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రతులు ప్రజలకు అందచేసి పథకాలను వివరించారు. ఈ సం దర్భంగా శంకర్‌నారాయణ మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలని అందని వారికి వెంటనే అందచేయాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్య క్రమంలో మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలలపై జరుగుతున్న అఘాయిత్యాను అరికట్టాలి

పామిడి, నవంబర్ 17 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో బాలలపై అఘాయిత్యాలు అధికం అయ్యాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఎంపిడిఓ ప్రభాకర్, ఎంఈఓ జయానాయక్, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఐసిడిసి సూపర్‌వైజర్ పుష్పవతి పేర్కొన్నారు. పట్టణం లోని కస్తూర్బా పాఠశాలలో గురువారం 1098 చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ దోస్తీ బాలల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను భావిబారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యశిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. బాల బాలికలు విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు వారిని భారంగా చూడకుండా విద్యనభ్యశించటానికి ప్రోత్సా హాన్నిస్తూ మనోస్థైర్యాన్ని ఇవ్వాలన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధా నికి ఫోక్సోయాక్టును అమలు చేస్తారని తద్వార వేధింపులకు పాల్పడ్డ వారికి శిక్షలు పడుతాయని తెలియజేశారు. 15 ఏళ్ళు దాటిన వెంటనే బాలికలకు వివాహం చేయటం ద్వార ఎదురయ్యే సమస్యలు 18 ఏళ్ళ తరు వాత వివా హం చేస్తే ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ బాల్య వివాహాలకు ప్రోత్సా హాన్ని ఇవ్వకండని వాటిని ప్రోత్స హిస్తే చట్టపరంగా శిక్షార్హులని తెలియజేస్తూ బాల్య వివాహాల నిర్మూలను కృషి చేయాలని కోరారు. ఈకార్య క్రమ ంలో హ్యాండ్స్ డైరెక్టర్ నారాయణస్వామి, 1098 చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ బా లాజీ, టీం సభ్యులు నాగలక్ష్మి, లావణ్య, ఎస్ఎంసి చైర్మెన్ మురళీమోహన్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రభాకర్.

బైపాస్‌రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తిచేయాలి - రాష్ట్ర రోడ్లు భవనాల ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్

బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ కార్యదర్శి

కదిరి, నవంబర్ 17, ప్రభాతవార్త : జిల్లాలో వివిధ ప్రాంతాలలో చేపడుతున్న రహదారుల నిర్మాణంతో పాటు కదిరి బైపాస్‌రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం కదిరి బైపాస్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. బైపాస్‌రోడ్డు పనులను ఆయన సకాలంలో పూర్తిచేయాల న్నారు. అనంతరం బత్రేపల్లి క్రాస్ నుంచి కోలేకనుమ(గండి) రోడ్డును పరిశీలించి నాణ్యతాప్రమాణాలపై ఆరా తీశారు. రహదారుల నిర్మాణాలను నాణ్యతప్రమాణాలతో కూడిన విదంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈయన వెంట ఆర్‌అండ్‌బి ఎస్ఈ ఓబుళరెడ్డి, జిలా ఇంజనీర్ సంజీవయ్య, ఎన్‌హెచ్‌ఎస్ఈ మురళీమోహన్, డిఈ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా ఎస్పీ కలిసిన ఏపి ఎమ్మార్పిఎస్ నేతలు

అనంతపురం క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. దళితులపై దాడులు అధికమవుతున్నాయని అలాంటి కేసులపై ప్రత్యేక చొరవ చూపించాలని రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఎస్పీకి వివరించారు. నేరస్తులకు 41 నోటీస్ ఇస్తున్నారని ఆ జీవోను వెంటనే రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, జిల్లా గౌరవ అధయక్షులు బండారు హను మంతు, జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.గంగాధర్, జిల్లా నాయకులు బాల నాగేంద్ర, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి మహేష్, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తూము చెర్ల సాకే నరసింహులు, ఎమ్మార్పిఎస్ నాయకులు రామకృష్ణ, ఈశ్వర్, రంగనాయకులు, రాయలచెరువు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీతో ఏపి ఎమ్మార్పిఎస్ నేతలు

వయో వృద్ధులకు ట్రై సైకిల్స్‌ను పంపిణీ - మంత్రి ఉషాశ్రీ చరణ్

ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట బిసి కాలనీ, వడ్డేకాలనీలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఓ ఇద్దరు వృద్ధులను నడవలేని స్థితిని గమనించిన మంత్రి వెంనటే స్పందించి అనంతపురం ఎడి విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారితో మాట్లాడి తక్షణమే మంత్రి క్యాంపు కార్లాయంలో వారికి రెండు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.

ఘనంగా బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, బాలల సంక్షేమ సమితి ఆధ్వర్య ంలో స్థానిక రెయిన్‌బో హోం చిన్నపిల్లల హోంలో ప్రాజెక్టు డైరెక్టర్ అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడ రామలక్ష్మి, మెంబర్ కామేశ్వరిలు విచ్చేశారు. ముందూ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ.. బాలల అందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశ్శారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలు నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్య రాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విష్ణు వ